## గౌరవనీయమైన న్యాయమూర్తి డాక్టర్ బి శివ శంకర రావు

## ఎం.ఎ.సి.ఎం.ఎ.నెం.437/2005

**తీర్పు:**

మోటారు ప్రమాదాల దావా ట్రిబ్యునల్ –కమ్–అయిదవ అదనపు జిల్లా న్యాయమూర్తి (ఫాస్ట్ ట్రాక్ కోర్ట్), నిజామాబాద్ (సంక్షిప్తంగా, "ట్రిబ్యునల్") యొక్క ఉత్తర్వు /అవార్డు తో గాయపడిన – హక్కుదారు వ్యధ చెంది ఈ అప్పీలును దాఖలు చేశారు . అట్టి ట్రిబ్యునల్ వారు తేది . 29.09.2004 నాడు *ఎం .వి.ఓ.పి.నెం.115/2002 లో* రూ . 2,00,000/– (రూపాయలు రెండు లక్షలు మాత్రమే), పరిహారము కోరిన రూ . 3,000/– (మూడు వేల రూపాయలు ) పరిహారాన్ని మాత్రమే ప్రధానము చేశారు . మోటారు వాహన చట్టం , 1988 లోని సెక్షన్ 166 కింద పరిహారమును పెంచమని క్లెయిమ్ పిటిషన్ లో వేడుకొనిరి. (సంక్షిప్తంగా, "చట్టం").

2. అప్పీలుదారు తరపు గౌరవ న్యాయవాది శ్రీ ఎం . రాజ మల్లా రెడ్డి యొక్క మరియు 2 వ ప్రతివాది ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కోసం స్టాండింగ్ కౌన్సిల్ గౌరవ శ్రీ సి. వి. రాజీవ్ రెడ్డి యొక్క వాదనలు విన్నాము .నోటీసు అందిననూ 1 వ ప్రతివాది ప్రాతినిధ్యం లేనందున హాజరుకానందున 1 వ ప్రతివాది యొక్క కేసు యోగ్యత పై నిర్ణయం తీసుకోవటానికి రికార్డును

పరిశీలించిరి. అప్పీలు లో సౌలభ్యం కోసం పార్టీలను ట్రిబ్యునల్ ముందు చూపించిన క్రమములోనే ఇక ముందు కూడా సూచించబడుదురు.

3. ట్రిబ్యునల్ అవార్డు చట్టానికి , సాక్ష్యం యొక్క బలిమికి , మరియు కేసు యొక్క సంభావ్యతలకు వ్యతిరేకమని , పరిహారము యొక్క పరిమాణముపై తప్పుడు ముగింపుకు వచ్చుటలో తను పొరపాటు చేసినందని , మరియు, గాయాల స్వభావము పై క్లెయిమ్ చేసినట్లుగా ఇచ్చుటకు బదులుగా చాలా స్వల్ప మొత్తము ఇచ్చినట్లు , నొప్పి , బాధపడుట పొందిన చికిత్స , దానికి జరిగిన వ్యయము, అందువలన కోరినట్లుగా , పెంచుట ద్వారా , పూర్తి పరిహారమును ఇచ్చుట ద్వారా అప్పీలును అనుకూలముగా పరిష్కరించ వలెనని సంగ్రహంగా అప్పీలులోని ఆధారములలో ప్రతివాదన.

*4). ప్రస్తుతము అప్పీలులో పరిశీలనకు వచ్చు ముఖ్యాంశాలు :*

1. *1. ట్రిబ్యునల్ ప్రధానము చేసిన నష్టపరిహరము న్యాయమైనదేనా ? మరియు అప్పీలులో సవాలు చేయబడిన అవార్డు విషయంలో ఈ కోర్టు కలుగ చేసుకొనవచ్చునా ? అలా ఐతే న్యాయమైన నష్టపరిహారము కొరకు ఎంత నష్టపరిహారము పెంచవలెను ? మరియు ఎంత శాతము వడ్డీతో పరిహారమును పెంచవలెను?*

2. *2. ఫలితము ఏ ఫలితముగా ఉండాలి ?*

**అంశము –1:–**

5. ట్రిబ్యునల్ ముందు నిరూపితమైన వాస్తవములు మరియు ఈ అప్పీలులో వివాదములో లేనివి ఏ మనగా , నేర వాహనము (ఆటో నెం.ఎ.పి.25 యు.750) 1 వ ప్రతివాదికి చెందిన, రెండవ ప్రతివాది భీమా ఎ .ఎక్స్.8 పాలసీ పరిధిలో ఉన్న డ్రైవరు యొక్క దురుసు మరియు నిర్లక్ష్యముగా నడుపుట వలన , అది తలక్రిందులై , ఫలితముగా క్లైమెంట్ , శ్రీ మాదిరి శైలూ , వయస్సు,20 సం ''లు, నిజామాబాద్ జిల్లా , మాక్లూర్ మండలము , మామిడిపల్లి నివాసి , వృత్తిరీత్యా పాలవిక్రేత, అదే ఆటొ లో ప్రయాణిస్తూ , అనేక గాయములు మరియు తీవ్ర గాయములు అనగా , కుడి కాలు రెండు ఎముకలు విరిగిన గాయము , తలకు గాయములు (ఎక్స్.ఎ.5 మెడికల్ సర్టిఫికేట్ ). ఈ ఘటన సెక్షన్ 338 ఐ.పి.సి క్రింద క్రైమ్ .నెం.188/2001 లో ఎక్స్.ఎ.1 లో ఉన్నది . పి .డబ్ల్యూ.1 క్లైమెంట్ మరియు పి .డబ్ల్యూ.2 డా.టి.నర్సింగ రావు , ఎక్స్.ఎ.5 లో పేర్కొన్న గాయముల ఆధారముగా, పి.డబ్ల్యూ-1 రెండు సాధారణ గాయములైనట్లు , ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు రోజులు ఔట్ -పెషంటు గా చికిత్స పొందినట్లు , కానీ ఎముక విరిగిన గాయమును వైకల్యము సర్టిఫికేట్ మరియు ఎముక విరిగిన నిమిత్తమైన ఖర్చులు , ట్రిబ్యునల్ నమ్మక , ప్రతివాదులు 1 & 2 లకు వ్యతిరేకముగా, సంయుక్తముగా లేక విడివిడిగా కేవలము రూ.3000/- ప్రసాదించెను.

6. ట్రిబ్యునల్ ఇచ్చిన పరిహారము అన్యాయమైనదనియు , అసంజసమైనదనియు మరియు విరిగిన గాయము కోల్పోయిన సంపాదన , వైద్య ఖర్చులు , మరియు ఇతర అంశములు నమ్మవల్సియుండగా అట్టి అతి స్వల్ప పరిహారము ఇచ్చుట ద్వారా ట్రిబ్యునల్ పొరపడినది .

న్యాయమైన గణాంకము అనుసరించి న్యాయమైన పరిహారము ఇవ్వవలెనని , అప్పీలు కారణములను బలపర్చుచు, క్లైమెంట్, గౌరవ న్యాయవాది యొక్క ప్రతివాదన.

7. నిర్ణయము తీసుకొనే ముందు కేసులోని మూలవాస్తవములలో ఏది న్యాయమైన నష్ట పరిహారము, అని చూచినప్పుడు పరిపూర్ణమైన నష్ట పరిహారము సాధ్యము కాదని పేర్కొనుట సముచితము మరియు ఛిద్రమైపోయిన మరియు విచ్ఛిన్నమైన శరీరమును గానీ , లేక అకారమును గాని డబ్బు యధాస్థితికి తేలేదనియు , అనుభవించిన నొప్పికి ఉపశమనము ఇవ్వజాలమని లార్డ్ మోరిస్ పేర్కొనెను . వార్డ్ వి . జేమ్స్ కేసులో , వ్యక్తిగత గాయం **కేసులలో నష్టపరిహారాన్ని ఇవ్వడం** [1] ప్రాథమికంగా అనుభవం నుండి మరియు సరిపోల్చదగిన సందర్భాలలోని అవార్డుల నుండి పొందిన సాంప్రదాయిక అంకె అని లార్డ్ డెన్నింగ్ గమనించారు .అందువలన అవయమును కోల్పోయిన లేక శ్వాశత అశక్తత లేక వైకల్యము కల్గియున్న కేసులలో బాధితునకు నిర్ధిష్టముగా ఎటువంటి కూర్పుతో కూడిన పైకము సరిపోవునని నిర్ణయించుట కష్టతరమైనది.వ్యక్తి అవయవము కోల్పోవుటను లేక దాని యొక్క శ్వాశత వైకల్యమును గానీ డబ్బుతో కొలవజాలము మరియు డబ్బుతో మార్చజాలము.బాధితునకు లేక హఠాన్మరణము వలన ఆయన లేక ఆమె యొక్క చట్టబద్ధమైన వారసులను కల్గిన కష్టమును తగ్గించుటే దీని ఉద్దేశ్యము . ఇవ్వబడిన నష్ట పరిహారము చాలినంతగా లేకపోవుట గాని అసమ ంజసమైనదిగా గాని అతి హెచ్చుగా గాని తక్కువగా గాని ఉండరాదు .మానవ

[1] 1965(1) A11. E.R-563

ప్రాణము యొక్క విలువను లేక అవయము లేక బాధను గాని కొలుచుటకు ఖచ్చితమైన, ఒకే విధమైన నిబంధన ఉండదు మరియు ఖచ్చితమైన లెక్కింపు ద్వారా , నష్టము ఊహించలేము, ప్రతి ఒక్క కేసు యొక్క వాస్తవములు మరియు పరిస్థితులపై పొ ందవల్సియున్న నష్ట పరిహారము ఆధారపడి యుండును. చార్లే రెడ్ హౌస్ క్రెడిట్ వర్సెస్ టోలి కేసులో అప్జోన్ ఎల్ జే నష్టపరిహారాన్ని అంచనా వేయడం ఎప్పుడూ ఖచ్చితమైన ప్రమాణము కాదని , ఇది తప్పనిసరిగా ఆచరణాత్మకమైనదని వ్యాఖ్యానించెను.ప్యారీ వి . క్లవర్ కేసులో లార్డ్ మోరిస్ , నొప్పి మరియు శారీరక పరిణామాలకు డబ్బును భర్తీ చేయడం కొన్ని అంచనాలు లేకుండా చాలా కష్టమని , అయితే డబ్బును మానవ బాధలతో మరియు వ్యక్తిగత **లేమితో సమానం చేయడం అసాధ్యం అయినప్పటికీ ,**[2] ద్రవ్యపరమైన అంచనా వేయడం కంటే ఇతర ప్రక్రియను రూపొందించలేమని గమనించారు . పేరా నెం . 12 లోని ఆర్. డి. హట్టంగడి వి . పెస్ట్ కంట్రోల్ (ఇండియా) **ప్రైవేట్ లిమిటెడ్ లోని** [3] అపెక్స్ కోర్ట్ , దాని స్వభావంలో ఒక ట్రిబ్యునల్ లేదా కోర్టు ప్రమాద కేసులలో పరిహారం మొత్తాన్ని నిర్ణయించునప్పుడు కొన్ని అంచనాలు ఏర్పరచి లు , కొన్ని హైపోథికల్ పరిశీలన చేసి , వైకల్యం యొక్క స్వభావంతో అనుసంధానించబడిన కొంత సానుభూతిని మిళితపరచి, నష్టపరిహార మొత్తమును నిర్ణయించవలెను. కానీ, పైన పేర్కొన్న అన్ని అంశములను , విషయ పరిజ్ఞానముతో చూడవలెను . మరణము సంభవించినచో, అందరు క్లెయిమ్ దారుల యొక్క జీవనాధారము మరియు **ఎస్టేట్ , పోషణ,**

[2] 1963(2) All.E.R-432
[3] 1969(1)A11.E.R –555

**మార్గదర్శకత, ప్రేమ మరియు అనురాగము , ప్రత్యేకంగా**[4] చిన్న పిల్లలు , భార్య, సహచర్యము కోల్పోవుట,రవాణా, మరియు అంత్యక్రియల వ్యయములు మొదలగునవి పరిశీలించవలెను ; మరణము సంభవించిన అన్నీ కేసులో నష్ట పరిహారము గూర్చి వీటిని పరిశీలించవలెను ,మరియు గాయపడిన సందర్భములో గాయముల స్వభావము, నొప్పి మరియు బాధ అనుభవించుట, సంపాదన కోల్పోవుట, మరియు ప్రత్యేకముగా ఏవిధమైన వైకల్యము మరియు తగిలిన గాయముల వలన వచ్చు వ్యయము మరియు తీసుకోవల్సిన వైద్య స్వభావము వంటి వాహన ప్రమాద కేసులలో కూడా పరిస్థితుల మొత్తమును పరిశీలించుట ద్వారా, అంచనా వేయవల్సియుండును.

8. పై చట్టము యొక్క పద్దతి నుండి , వాస్తవ మూలములకు వచ్చినట్లైతే , పి.డబ్ల్యు 1 కు తగిలిన విరిగిన గాయము ఏదీ పరిగణించనదో, కాని ట్రిబ్యునల్ దాని నుండి కలిగిన వైకల్యమును ట్రిబ్యునల్ పరిగణించక, గాయాలు మరియు వైద్య ఖర్చులు మొదలైన వాటికి , ఇచ్చిన పరిహారం రూ . 3,000/- చాలా తక్కువ మరియు అన్యాయము , తద్వారా గాయముల స్వభావము , చికిత్స కాలము, నొప్పి మరియు బాధించబడుట, సంపాదన కోల్పోవుట, అటెండర్ ఖర్చులు

మరియు చికిత్స కాలంలో రవాణా ఛార్జీలు , వంటి అన్ని అంశములను పరిగణించుచు ఈ కోర్టు న్యాయమైన పరిహారమును ఇచ్చుటకై పెంచుటకు సుముఖముగా ఉన్నది.

---

[4] 1995 ACJ 366(SC)-CA Nos.1799 &1800 of 1989 with SLP(Civil) 4586 of 1989

9. పైన పేర్కొన్న వాటికి సంబంధించి , క్లైమెంట్ అర్హుడైన న్యాయమైన పరిహారం రూ . 25,000/- కుడి కాలు రెండు విరిగిన ఎముక (టిబియా మరియు ఫైబులా ) గాయమునకు రూ.3000/- మరియు ఇతర గీరుకు పోయిన గాయమునకు మరియు వైద్య ఖర్చులు , చికిత్సా కాలంలో కోల్పోయిన, సంపాదన కొరకు అటెండర్ ఖర్చుల కోరకు , రవాణా ఖర్చులు మొత్తం రూ . 7,000/- అన్ని కలుపుకొని , మొత్తం రూ . 35,000/- లు అవార్డు వస్తుంది .ట్రిబ్యునల్ 9% సంవత్సరిక వడ్డీ వివాదములో లేనప్పటికి టిఎన్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ మరియు రాజా ప్రియా , సరళ వర్మ మరియు ఢిల్లీ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ లలో స్థిర పడిన న్యాయ ప్రతిపాదనలు , మరియు రాజేష్ మరియు రణబీర్ **సింగ్ లో సుప్రీం కోర్టు తాజా** [5] **వ్యక్తీకరణను బట్టి, మార్పు చేయుట మరియు తగ్గించుట ద్వారా** [6] ట్రిబ్యునల్ ఇచ్చిన సంవత్సరానికి 9% వడ్డీ ని 7 % సంవత్సరిక **వడ్డీగా తగ్గించబడినది. ఈ ప్రకారంగా,** [7] తీర్మానించవల్సిన అంశము-1కి సమాధానము ఇవ్వబడినది.

**అంశము-2**

10. ఫలితంగా, నష్ట పరిహారం యొక్క పరిమాణంపై ట్రిబ్యునల్ అవార్డును రూ . 3,000/- (మూడు వేల రూపాయలు మాత్రమే) నుండి రూ. 35,000/- (రూ. ముప్పై ఐదు వేలు మాత్రమే) కు పెంచడం ద్వారా అప్పీల్ పాక్షికంగా అనుమతించబడినది . క్లెయిమ్ పిటిషన్ తేదీ నుండి అమలు

[5] (2005) 6 SCC 236
[6] 2009 ACJ 1298
[7] 2013(4)ALT 35(SC)

నోటీసుతో జమ చేసేవరకు సంవత్సరానికి 7 1/2% వడ్డీతో నష్ట పరిహారము చెల్లించడానికి సంయుక్తముగా మరియు విడివిడిగా ప్రతివాది సంఖ్య 1 మరియు 2 ఈ మొత్తాన్ని పిటిషన్ తేదీ నుండి వడ్డితో ఒక నెలలోపు జమ చేయాలని ఆదేశించారు . విఫలమైతే హక్కుదారు చట్టపరమైన చర్య ద్వారా అట్టి నష్ట పరిహారమును రాబట్టవచ్చును.అటువంటి డిపాజిట్టు లేక అమలు పరచి రాబట్టిన తరువాత , దానిని హక్కుదారుడు తీసుకొనుటకు అనుమతించబడెను.ఈ అప్పీలులో ఖర్చుల కొరకు ఎటువంటి ఉత్తర్వు లేదు.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**డాక్టర్ బి. శివ శంకరరావు, న్యాయమూర్తి**

తేదీ: 31-10-2013

గమనిక: ఎల్ఆర్ కాపీ గుర్తించబడాలి.